ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
Bullet Edition
శనివారం 23 నవంబరు 2024 www.prajaaswaramdaily.com 4 pm

# యశస్వి నయా రికార్డు



క్రికెట్ : ఆస్ట్రేలియాతో పెర్త్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టు రెండో రోజు ఆట ముగిసింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ స్కోరు వికెట్ నష్టపోకుండా 172 పరుగులు చేసింది. ప్రస్తుతం టీమిండియా 218 పరుగుల ఆధిక్యంలో ఉంది. యశస్వి జైస్వాల్ 193 బంతుల్లో (90), కేఎల్ రాహుల్ 153 బంతుల్లో (62) పరుగుల చేశారు. ఈ మ్యాచ్ లో యశస్వి జైస్వాల్ చరిత్ర సృష్టించారు. టెస్టుల్లో ఒక క్యాలెండర్ ఇయర్ లో ఎక్కువ సిక్సర్లు(34) కొట్టిన ప్లేయర్ రికార్డు నమోదు చేశాడు. 2014 లో బ్రెండన్ మెక్ కల్లమ్ (33సిక్స్ లు) బాదగా ఇప్పుడు ఆ రికార్డును జైస్వాల్ బద్దలు కొట్టాడు.

# తాగునీటికి గోదావరి జలాలు

## 20 టీఎంసీల తరలింపుపై నివేదికివ్వండి

1న టెండర్ల ప్రక్రియకు కార్యాచరణ

ఈ అంశంపై కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టులపైనా రిపోర్టు ఇవ్వండి

సీఎం రేవంత్



హైదరాబాద్ : తెలంగాణ కోర్ అర్బన్ రీజన్ హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి జలాలను తరలించడానికి సంబంధించి సమగ్రమైన నివేదిక తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు.

ఇందుకు వచ్చే నెల 1 వ తేదీ వరకు టెండర్ల ప్రక్రియకు కార్యాచరణను రూపొందించాలని చెప్పారు. జంట నగరాల తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి జలాలను తరలింపు అంశంపై జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి నీటి పారుదల శాఖ, జలమండలి అధికారుల సమావేశంలో సమీక్షించారు. హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం కొండపోచమ్మ, మల్లన్నసాగర్ ప్రాజెక్టుల నుంచి నీటి తరలింపు ప్రణాళికలపై నివేదిక తయారు చేయాలని సూచించారు. నీటి లభ్యత, ఏ ప్రాజెక్టు నుంచి ఎంతమేరకు నీటిని తరలించాలి, ఎంత ఖర్చవుతుందన్న విషయాలపై పూర్తి అధ్యయనం జరగాలని ఆదేశించారు. ఈ విషయంలో మిషన్ భగీరథ అధికారులతో కూడా సమన్వయం చేసుకోవాలని చెప్పారు.

# వనరులన్నీ సమానం



రాజ్యాంగం కూడా ఇదే చెబుతోంది

హక్కులన్నీ రక్షిస్తామని మల్లికార్జున ఖర్గే, రాహుల్ హామీ

క్యాపిటలిస్ట్‌లకు దోచిపెట్టడానికి ఏ మాత్రం అంగీకరించొద్దని పిలుపు

బీజేపీ వైఫల్యాన్ని ఇంకొకరిపై రుద్దాలని భావించి బోల్తా..

డిప్యూటీ సీఎం, జార్ఖండ్ కాంగ్రెస్ పరిశీలకుడు భట్టి

రాంచీ : మాయమంత్రాలు ఏం చేయలేదు.. ఉన్న నిజాలను ప్రజల ఎదుట పెట్టామని, జార్ఖండ్ ఆస్తులను, ఖనిజ సంపదను, సంస్కృతిని వ్యవస్థలన్నికూడా స్థానిక ప్రజలకే ఉంచాలని, అలా కాకుండా క్యాపిటలిస్ట్ సంస్థలకు దోచిపెట్టడానికి ఏ మాత్రం అంగీకరించొద్దని పిలుపునిచ్చామని డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క్ అన్నారు మా నాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ గానీ ఇక్కడి వచ్చి స్పష్టంగా సంవిధాన్ సమ్మాన్ సమ్మేళనం అని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుతూ తద్వారా వచ్చిన హక్కులన్నీ రక్షిస్తామని అన్నారు. దీంతో పాటు ఇంకొక పిలుపు కూడా ఇచ్చారు. ఆయా దామాషా ప్రకారం.. ప్రజల దామాషా లెక్కల ప్రకారం.. ఆస్తులు, వనరులను సమానంగా అవకాశాలు వచ్చేటట్లు చేయడమనేది మనముందు ఉన్నటువంటి బాధ్యత అని, ఇదే రాజ్యాంగం కూడా చెబుతోందని వివరించి చెప్పామన్నారు.

గత జేఎంఎం, కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి తెలిపారు. ఈ రెండు పార్టీలు మూకుమ్మడిగా ఈరోజు పోటీ చేస్తున్నామని, మీరు ఓట్లు వేస్తే భవిష్యత్లో ఏం చేస్తామనేది కూడా వాస్తవాలతో సహా బడ్జెట్ అంకెలతో సహా ప్రజలకు తెలిపామని వెల్లడించారు. వీరు కరెక్టుగా చెబుతున్నారు భ్రమ లేదని భావించారన్నారు. మంచి మెజార్టీతో గెలిపించారు. ప్రధానంగా అనేక వనరులున్నాయన్నారు. వ్యవస్థలున్నాయన్నారు. ఈ ప్రాంతం అభివృద్ది చెందేలా సూరెన్ లాంటి యువనాయకుడు పనిచేస్తున్నాడన్నారు. బీజేపీ మాట్లాడితే బంగ్లాదేశ్ ప్రజలు ఇక్కడికి చొరబడుతున్నారని, కాంగ్రెస్ వస్తే మళ్లీ అదే పొరపాటు జరుగుతుందని తప్పుడు ప్రచారం చేశారన్నారు. సరిహద్దు బాధ్యతలు చూడాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వానిది కానీ రాష్ట్రప్రభుత్వానికి కాదన్నారు. పైన ఉన్నది బీజేపీ గవర్నమెంట్ అని గుర్తుచేశారు. వాళ్ల వైఫల్యాన్ని ఇంకొకరి మీద నెట్టడం కోసం ఈ ప్రాంత ప్రజలు అర్థం చేసుకున్నారు.

# రేవంత్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

సీఎం .. అసత్య ప్రచారం మరాఠా ప్రజలు నమ్మలేదు

ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలనే కుట్ర

అందులో.. కాంగ్రెస్ ఎక్కువ.. బీజేపీ తక్కువ కాదు

మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్: దేశ భవిష్యత్‌కు ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులనే విషయం మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలతో తేలిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బలమైన ప్రతిపక్షంగా కూడా నిలవలేని కాంగ్రెస్ .. దేశంలో ప్రాంతీయ పార్టీలను నాశనం చేస్తోందని ఆక్షేపించారు. ఈ మేరకు రాష్ట్ర సమితి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిందన్నారు. "కాంగ్రెస్ చేతగానీ, అసమర్థత కారణంగానే బీజేపీ మనుగడ కొనసాగుతోందన్నారు. ప్రాంతీయ పార్టీల కృషిని విస్మరిస్తూ జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు సిగ్గు లేకుండా విమర్శలు చేస్తున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం ఘోర ఓటమి నుంచి కాంగ్రెస్‌ను కాపాడలేకపోయిందన్నారు. ఆయన అసత్య ప్రచారాన్ని మరాఠా ప్రజలు నమ్మలేదు. ఇకనైనా తెలంగాణలో గెలిపించిన ప్రజల కోసం, వాళ్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చటం కోసం రేవంత్ పనిచేయాలన్నారు. ఏడాది క్రితం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపై దృష్టి పెట్టాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలనే కుట్రలో కాంగ్రెస్ ఎక్కువ కాదు.. బీజేపీ తక్కువ కాదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

## రేవంత్ పాపాలను ప్రజలు లెక్కేస్తున్నారు

సొంత నియోజకవర్గమైతే మీ సామ్రాజ్యమా?

ఫార్మా విలేజ్ పేరిట కాంగ్రెస్ అరాచకాలు

మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్: బలహీనవర్గాల రైతుల తరపున పోరాటం చేసిన పాపానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి జైల్లో గడపాల్సి వస్తోందని భారత రాష్ట్ర సమితి గౌరవాధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. చర్లపల్లి జైలులో ఉన్న నరేందర్‌రెడ్డితో ములాఖత్ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 30 మంది అమాయక రైతులను జైల్లో పెట్టారు.. వాళ్ల కోసం పోరాటం చేయండని అన్నారన్నారు. ఫార్మా విలేజ్‌ను ప్రజలపై రుద్దుతున్నారని.. అక్కడి పేదల పక్షాన పోరాడాలని ములాఖత్ సందర్భంగా పట్నం నరేందర్‌రెడ్డి చెప్పారన్నారు. భూములు ఇవ్వం అన్నందుకు.. కాంగ్రెస్ కార్యకర్తలు ఇష్టం వచ్చినట్టు అరాచకాలు చేస్తున్నారని తెలిపారు. కొడంగల్‌లో సర్పంచ్‌గా పనిచేసిన వ్యక్తి.. కాంగ్రెస్ పాలనలో అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. ఆయన ఇంటికి అడ్డంగా గోడ కట్టి దారి లేకుండా చేస్తే అవమానం భరించలేక క్షోభతో బలవన్మరణానికి పాల్పడ్డారని తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి చక్రవర్తి, నియంత కాదన్నారు. సొంత నియోజకవర్గమైతే అదేమైనా మీ సామ్రాజ్యమా? నాడు శిశుపాలుని పాపాలు లెక్క పెట్టినట్టు.. నేడు రేవంత్ పాపాలను ప్రజలు లెక్క పెడుతున్నారన్నారు. భూ కుంభకోణాలు, ఫార్మా విలేజ్ పేరిట దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. తమ భూములను ప్రభుత్వం దౌర్జన్యంగా గుంజుకుంటే ఇవ్వబోమన్న ఒకే ఒక్క మాటకి.. 30 మందికి పైగా రైతులు జైళ్లలో మగ్గుతున్నారన్నారు. వారి కుటుంబాలకు మేం ఒక్కటే చెబుతున్నాం.. మీరు భయపడాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు.. మీ వెనక కేసీఆర్ ఉన్నారని, తప్పకుండా న్యాయం, ధర్మం గెలుస్తుందన్నారు. రేవంత్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు లేకుండా గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు కేటీఆర్.

# రెండు రాష్ట్రాల్లో 30 సీట్లు రాలేదు

కాంగ్రెస్ మరోసారి నవ్వులపాలు

కూటమికి మహారాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పారు

బీజేపీ హ్యాట్రిక్ ..

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్: మహారాష్ట్ర, జార్ఖండ్‌లో కలిపి కాంగ్రెస్‌కు 30 సీట్లు కూడా రాలేదని, కాంగ్రెస్‌పై ఎంత ప్రజావ్యతిరేకత ఉందో అర్థమవుతుందని, కాంగ్రెస్ కులం, మతం పేరుతో ప్రచారం చేసిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. దేశ ప్రజల ముందు కాంగ్రెస్ మరోసారి నవ్వుల పాలైందని అన్నారు. మహారాష్ట్ర ప్రజలు బీజేపీకి చక్కటి మెజార్టీ కట్టబెట్టారన్నారు. శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

"రాహుల్ గాంధీ మహారాష్ట్రలో విద్వేష ప్రచారం చేశారు. కులం, మతం పేరుతో ప్రజలను విడగొట్టాలని చూశారన్నారు. కానీ, ఇండియా కూటమికి మహారాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ఈ విజయంతో బీజేపీ మహారాష్ట్రలో హ్యాట్రిక్ కొట్టింది. గత ఎన్నికల్లో ప్రజా తీర్పును ఉద్ధవ్ ఠాక్రే వంచించారన్నారు. అనేక రాష్ట్రాల్లో రెండోసారి అధికారంలోకి వచ్చామన్నారు. కాంగ్రెస్ 3 రాష్ట్రాలకే పరిమితమైందన్నారు.